
ఊరూవాడా జగన్నినాదం

సార్వత్రిక ఎన్నికలు సమీపించడంతో ఊరూవాడా ఎన్నికలపైనే సర్వత్రా చర్చ జరుగుతోంది. పేద, సామాన్య ప్రజలకు మేలు జరగడాన్ని జీర్ణించుకోలేని టీడీపీ నేతలు పాటు పచ్చమీడియా, కొందరు పెత్తందారులు వైఎస్సార్‌సీపీపై దుష్ప్రచారం చేస్తున్నారు. అయితే దేశచరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన పేదలు, నెల నెలా పింఛన్ అందుకుంటున్న అవ్వతాతలు, పిల్లలను చదివించుకుంటున్న తల్లులు, యువత, రైతులు ఇలా అన్నీ వర్గాల ప్రజలు స్టార్ క్యాంపెయినర్లు మారి ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ప్రచారం ప్రారంభిస్తున్నారు.

ప్రజలే ప్రచార సారథులు

- స్వచ్ఛందంగా ప్రచారం చేస్తున్న లబ్ధిదారులు
- డీబీటీ ద్వారా రూ.1,465 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ
- 3,58,474 మంది లబ్ధిదారులు



కావలి: ఊరూవాడ ఎక్కడా చూసినా మళ్లీ జగనే కావాలనే జగన్నినాదమే వినిపిస్తోంది. ప్రజలే ప్రచార సారథులుగా మారుతున్నారు. ఎవరినైనా కదలిస్తే.. చంద్రబాబు మాలాంటి పేదలకు ఏం చేశాడని ఆయనకు మళ్లీ ఓటేయ్యాలంటూ ప్రశ్నిస్తున్నారు. మేము మా పనులు చేసుకుంటూ మా కుటుంబాలు బాగుపడాలంటే మళ్లీ జగనే రావాలంటూ నినదిస్తున్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి పథకాల రూపంలో ప్రభుత్వం భరోసాగా నిలవడం, పార్టీలకతీతంగా పేదలకు పథకాలు అందించడంతో టీడీపీ సానుభూతిపరులు సైతం వైఎస్సార్‌సీపీ విజయం కోసం తపిస్తున్నారు. ఎన్నికల్లో పార్టీలకతీతంగా ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి సంక్షేమానికి స్వాగతం పలుకుతామని స్పష్టం చేస్తున్నారు. కావలి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అల్లూరు, బోగోలు, దగదర్తి మండలాల్లోని యువత ఇప్పటికే ఫేస్‌బుక్, ఇన్‌స్టాగాం, ఎక్స్ (ట్విట్టర్), వాట్సాప్ వంటి సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా భారీ ఎత్తున్న వైఎస్సార్‌సీపీకి, ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మద్దతుగా స్వచ్ఛందంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

సంక్షేమానికి రూ.1,465 కోట్లు

కావలి నియోజకవర్గంలో గత ప్రభుత్వాలేవి చేయని విధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమానికి నాలుగున్నరేళ్లలో రూ.1465 కోట్లు ఖర్చు చేసింది. వైఎస్సార్ పింఛన్ కానుక ద్వారా సుమారు రూ.426 కోట్లు, జగనన్న అమ్మఒడి ద్వారా పిల్లలను చదివించుకునే తల్లులను ప్రోత్సహించేందుకు రూ.142 కోట్లు, మహిళల సుస్థిర జీవనోపాధి కోసం వైఎస్సార్ ఆసరా ద్వారా రూ.132.50 కోట్లు, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద పేదల ఆరోగ్యం కోసం రూ.37 కోట్లు, వైఎస్సార్ చేయూత ద్వారా రూ.75 కోట్లు తదితర పథకాలతో పాటు జగనన్న విద్యా దీవెన, వసతిదీవెన, వైఎస్సార్ ఉచిత పంటల బీమా, సున్నా వడ్డీ పంట రుణాలు, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, వైఎస్సార్ మత్స్యకార భరోసా, వైఎస్సార్ సున్నా వడ్డీ, వైఎస్సార్ కాపు నేస్తం, అర్చకులు, పాస్టర్‌లకు ఆర్థిక సాయం, వైఎస్సార్ ఈబీసీ నేస్తం, వైఎస్సార్ కళ్యాణ మస్తు, షాదీతోఫా, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, గృహనిర్మాణ లబ్ధిదారులకు నేరుగా చెల్లింపులు, వైఎస్సార్ బీమా, వైఎస్సార్ వాహనమిత్ర, వైఎస్సార్ చేదోడు, వైఎస్సార్ నేతన్న హస్తం, కోవిడ్ బాధితులకు సాయం, తదితర డీబీటీ పథకాల కింద నేరుగా 3,58,474 మంది లబ్ధిదారుల సంక్షేమం కోసం రూ.1465 కోట్ల మేర వెచ్చించింది. వీటితో పాటు నాన్ డీబీటీ పథకాలైన ఇళ్ల స్థలాలు వంటి ప్రభుత్వం భారీ ఎత్తున పేదల సంక్షేమానికి ఖర్చు చేసింది.

పోర్టు, హార్బర్‌లతో భారీ ఎత్తున ఉపాధి అవకాశాలు

రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానంగా ఉపాధి కల్పనా అవకాశాలపై దృష్టి సారించింది. అందులో భాగంగా రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె వద్ద దాదాపుగా నిర్మాణాలు పూర్తి కావచ్చని ఫిషింగ్ హార్బర్‌తో నియోజకవర్గంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పది వేల మందికి పైగా ఉపాధి లభించే అవకాశాలు ఏర్పడనున్నాయి. దీంతో నియోజకవర్గంలో అన్నీ వర్గాల ప్రజలు వైఎస్సార్‌సీపీగా అండగా నిలబడుతున్నారు. నాయకుల పిలుపులు లేకుండానే ప్రజలే స్వచ్ఛందంగా పార్టీ జెండాలతో 'సిద్ధం' అవుతున్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు



నిరుపేద గిరిజన మహిళ అయిన నాకు వైఎస్సార్ చేయూత పథకం కింద సంవత్సరానికి రూ.18,750 జగనన్న ఇస్తూనే ఉన్నాడు. ఇప్పటికి మూడు సార్లు చేయూత డబ్బులు అందాయి. ఈ నెలలో నాలుగో సారి కూడా వస్తుందని చెప్పారు. ఏదైనా ఉపాధి కల్పించుకోవడానికి పది వేలు కావాలంటే ఎవరూ అప్పు ఇవ్వరు. కాని జగనన్న ఏడాదికి రూ.18,750 ఇస్తున్నాడు. అది కూడా ఉచితంగానే. ఇంతకన్నా పేదలకు మంచి చేసే నాయకుడు ఎవరున్నారు. నా చుట్టూ ఉండే వారికి ఇదే విషయాన్ని చెబుతూ జగనన్నను గెలిపించుకునేందుకు ఈ రెండు నెలలు కష్టపడుతా.

– పులి సంజీవమ్మ, నార్త్ మోపూరు, అల్లూరు మండలం

విద్యా వికాసానికి దోహదం



నా కూతురు 3వ తరగతి చదువుతోంది. అమ్మ ఒడి పథకం ద్వారా ఏడాదికి జగనన్న ప్రభుత్వం రూ.15,000 నగదు వస్తోంది. పిల్లలను బడికి పంపి విద్యపై పిల్లలకు శ్రద్ధ కలిగేలా, తల్లిదండ్రులకు పిల్లల చదువులపై ఆసక్తి కలిగేలా చేశారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు చెందిన పిల్లల్లో వికాసానికి దోహదపడుతోంది. మాలాంటి పేదల పిల్లలు చదువుకుంటే భవిష్యత్‌లో మంచి స్థాయికి ఎదుగుతారు. అప్పుడు పేదరికం అనేది ఉండదు. అందుకే రాబోయే ఎన్నికల్లో నేను జగనన్న గెలుపు కోసం నా వంతు ప్రచారం చేస్తాను.

– ఉపేంద్రం యక్షజ్ఞ, అల్లూరు

క్లుప్తంగా

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



బాధితుడికి సీఎం ఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న సమన్వయకర్త మేకపాటి

కలిగిరి: మండలంలోని కుమ్మరకొండూరుకు చెందిన కోడూరు జయరామిరెడ్డికి సీఎం సహాయనిధి కింద రూ.లక్ష చెక్కును సోమవారం ఉదయగిరి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అందజేశారు. దుత్తలూరులోని వైఎస్సార్‌సీపీ క్యాంప్ కార్యాలయంలో రాజారెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆరోగ్యంపై ఎంతో శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వైద్య సేవలకు సంబంధించి సీఎం రిలీఫ్ ఫండ్‌గా ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, స్థానిక నాయకులు పాలూరు కొండారెడ్డి, నోటి జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు



మాట్లాడుతున్న డీఎం శ్రీనివాసరావు

ఉదయగిరి: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ నెల 8న భక్తుల సౌకర్యార్థం ఉదయగిరి ఆర్టీసీ డిపో పరిధిలోని శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు డీఎం శ్రీనివాసరావు తెలిపారు. ఆయన మంగళవారం డిపోలో సూపర్ వైజర్లు, అసోసియేషన్ నాయకులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ డిపో పరిధిలోని సిద్ధేశ్వరం, కోవిలంపాడు, భైరవకోన క్షేత్రాలకు పోరుమామిళ్ల, ఉదయగిరి, సీతారామపురం నుంచి 20 ప్రత్యేక బస్సులు నడుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ఉద్యోగులు నాగభూషణం, నాగరత్నం, విశ్వనాథం, భాస్కరరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి



మాట్లాడుతున్న ఆర్వో రాజారమేష్ ప్రేమ్‌కుమార్

ఉదయగిరి: నియోజకవర్గంలో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఆయన మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జోనల్, సెక్టారు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా పని చేస్తుండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈవీఎంల వినియోగంపై ఓటర్లలో అవగాహన కల్పించాలన్నారు. జోనల్, సెక్టారు అధికారులు వారికి కేటాయించిన జోన్ల పరిధిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలన్నారు. సమర్థ వంతంగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నెహ్రూబాబు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఆర్థిక సాయం



రైతులకు ఆర్థిక సాయం అందజేస్తున్న మేకపాటి అభినవ్‌రెడ్డి

దుత్తలూరు: మండలంలోని తెడ్డుపాడు ఎస్టీ కాలనీకి చెందిన రైతులు తమ పొలాల్లో బిగించి ఉన్న సోలార్ ప్యానెల్ బోర్డులను ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. దీంతో కొత్తవి ఏర్పాటు చేయడానికి తమ వద్ద ఆర్థిక స్థోమత లేదని యువ నాయకుడు మేకపాటి అభినవ్‌రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే పది మంది రైతులకు సంబంధించి సోలార్ ప్యానెల్ బోర్డుల ఏర్పాటుకు తగిన ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఎస్టీ కాలనీ వాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, నాయకులు శ్రీహరినాయుడు, పెద్దిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తిరుపాల్‌నాయుడు, సుబ్బారెడ్డి, తదితరులున్నారు.

జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ లబ్ధి

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే జనం మద్దతు
- ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి



మహిళలతో ముచ్చటిస్తున్న రాజగోపాల్‌రెడ్డి

వింజమూరు (ఉదయగిరి): జగనన్న ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరిందని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే జనం మద్దతు ఉందని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. వింజమూరు మండలంలోని ఊటుకూరు, ఇందిరానగర్, తక్కెళ్లపాడు, నందిగుంట గ్రామాల్లో మంగళవారం రాత్రి పొద్దుపోయే వరకు విజయ సంకల్ప యాత్ర నిర్వహించారు. ముందుగా ఊటుకూరు గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకుంటే పేదల బతుకుల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తుందన్నారు. ఆయన మరో పదేళ్ల పాటు సీఎంగా ఉంటే రాష్ట్రంలో పేదరికం కనుమరుగవుతుందన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల దయాదాక్షిణ్యాలపై సంక్షేమ పథకాలు అందుతుండగా, ఈ ప్రభుత్వంలో అర్హతే ప్రాతిపదికగా పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడా గమనించి మరో నలభై ఐదు రోజుల్లో జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటేసి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి అనేక ప్రలోభాలకు గురి చేసే టీడీపీ నేతల మాటలు నమ్మవద్దన్నారు. ఏ మాత్రం పొరపాటు జరిగి టీడీపీ అధికారంలోకొస్తే మళ్లీ పెత్తనందారులదే పైచేయి అయి పేదలు అన్యాయమవుతారన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి బ్రహ్మాండమైన ఆదరణ ఉందని, దీనికి నిదర్శనం భీమిలి, దెందులూరు, రాప్తాడులో జరిగిన సిద్ధం సభలకు లక్షలాది ప్రజలు తరలిరావడమేనన్నారు. ఈ నెల 15న మేదరమెట్లలో జరిగే సిద్ధం సభలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం అధికారంలోకొస్తే అమలు చేసే మేనిఫెస్టోను విడుదల చేస్తారన్నారు ఈ 'సిద్ధం' సభలను చూసి టీడీపీ వణికిపోతోందని, చంద్రబాబు పెట్టే సభలకు జనం రాక, జనాల కోసం నానా అవస్థలు పడుతున్న విషయం మనందరికీ తెలిసిందేనన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, మహిళలతో ప్రభుత్వం ద్వారా అందిన లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, పార్టీ మండల అధ్యక్షుడు రేవునూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ అధ్యక్షుడు మలిరెడ్డి విజయ్‌రెడ్డి, సర్పంచ్ రొడ్డా వెంగమ్మ, ఎంపీటీసీ జి.మల్లికార్జున, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ మద్దూరు బాబు, స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు మద్దూరు చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.చిన్నికృష్ణారెడ్డి, రాజేష్, రమణయ్య, ఖాజారెడ్డి, రొడ్డా కొండయ్య, పంచాయతీ రాజ్ ఏఈ తిరుమలయ్య, తదితరులున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో పరిపాలన చేయాలి



సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న అధికారులు

ఆత్మకూరురూరల్: గ్రామ పంచాయతీ స్థాయిలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ప్రజల భాగస్వామ్యంతో పరిపాలన చేయాలని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండెర్డ్స్ మాస్టర్ ట్రైనర్ అరుణ్ తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పలు మండలాలకు చెందిన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో వీధిలైట్లు, మురుగు కాలువల నిర్వహణ, తదితర ప్రయోజనపయోగ పనులను ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించుకోవాలన్నారు. హోటళ్లు, దుకాణాలు, నాణ్యతా ప్రమాణాలను పాటించకుంటే ఫుడ్‌కార్పొరేషన్, వినియోగదారుల ఫోరం తదితరులకు ఫిర్యాదు చేయడం ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించవచ్చన్నారు. ఆత్మకూరు ఎంపీడీఓ బాలాజీనాయక్ మాట్లాడుతూ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాలకవర్గంతో పాటు ప్రజాసేవలో పాలు పంచుకునే స్వచ్ఛంద సంస్థలు, ముఖ్యమైన నాయకులను కూడా సమన్వయం చేసుకుంటూ ఆదర్శ వంతమైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ట్రైనీ మేనేజరు ఏవై శివ, ఏఓ శ్రీనివాస రావు, వివిధ మండలాలకు చెందిన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

నేటి నుంచి శివాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు

అల్లూరు: స్థానిక శివాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని బుధవారం నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 6వ తేదీ ధ్వజారోహణం, హంస వాహనోత్సవం, 7వ తేదీ రావణ సేవ, 8వ తేదీ మహాశివరాత్రి విశేష పూజలు, 9న కల్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

నేడు విజయీభవయాత్ర

అనుమసముద్రంపేట: మండలంలోని పానుగోడు, దూబగుంట గ్రామాల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి బుధవారం విజయీభవయాత్ర నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. మధ్యాహ్నం 3.30 గంటలకు పానుగోడు, 5.30 గంటలకు దూబగుంట గ్రామాల్లో జరుగుతుందన్నారు. పూర్తయిన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

మెగా రక్తదాన శిబిరం నేడు

ఆత్మకూరు: ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో రాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ మహాశిల్పం కార్యక్రమాల్లో భాగంగా మెగా రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రి అధికారులు మంగళవారం తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ రక్తదాన శిబిరంలో ఉత్సాహవంతులు, విద్యార్థులు, యువత అధికంగా పాల్గొని రక్తదానం చేయాలని కోరారు.

మున్సిపల్ యంత్రాంగం పరిశీలన

ఆత్మకూరు: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో కమిషనర్ షేక్ ఫజులుల్లా, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, వలంటీర్లు, మెప్మా ఆర్‌పీలు, శానిటేషన్, ఇంజనీరింగ్ సిబ్బందితో పలు ఇతర వార్డుల కౌన్సిలర్లతో మంగళవారం పర్యటించారు. పారిశుధ్య పనులు, నూతనంగా వేసిన సిమెంటు రోడ్లు, డ్రైనేజ్ కాలువలను పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించేందుకు వీలవుతుందని, అందుకే సిబ్బందితో కలిసి వార్డుల్లో పర్యటిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఉదయం 6 గంటల నుంచే వారు వార్డులో పలు వీధులు పరిశీలించారు. కౌన్సిలర్లు రమాదేవి, గంధళ్ల వేణు, శివకోటారెడ్డి, పార్టీ నాయకులు, మున్సిపల్ ఆర్ ఖాసీం, ఏఈ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో నిలిచిన సీఎం జగనన్నే

- సంక్షేమం, అభివృద్ధికి రూ.10.94 కోట్లు
- అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



విజయీభవ యాత్రలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

చేజర్ల: 'ప్రతి పల్లె జగనన్నను పలవరిస్తోంది. ప్రతి కుటుంబం జగనన్న పేరు చెబితే మురిసిపోతోంది. ప్రజల గుండెల్లో ఇంతలా జగనన్న నిలిచిపోయాడు' అని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. ప్రజాసంకల్ప పాదయాత్రలో ప్రతి పేదవాడి కష్టాన్ని తెలుసుకుని ముఖ్యమంత్రి అయ్యాక, ఐదేళ్ల పాటు సంక్షేమ పాలన అందించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల హృదయాల్లో స్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారని, ప్రజల ఆశ్వీరాదంతో మళ్లీ గెలిచేది వైఎస్సార్‌సీపీయేనని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మంగళవారం విక్రమ్‌రెడ్డి మండలంలోని నడిగడ్డ అగ్రహారం, మాముడూరు గ్రామాల్లో విజయీభవ యాత్ర నిర్వహించారు. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు మేకపాటికి ఘన స్వాగతం పలికారు. ఈ రెండు గ్రామాల్లోనే డీబీటీ, నాన్ డీబీటీ పథకాల ద్వారా 9,780 మంది లబ్ధిదారులకు రూ.10.94 కోట్లు నిధులు అందజేసినట్లు చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా పర్యటించిన సమయంలో గ్రామస్తులు తెలిపిన పలు అభివృద్ధి పనులకు రూ.40 లక్షలు నిధులు అందజేశామన్నారు. రెవెన్యూ వ్యవస్థలో చేపట్టిన సంస్కరణలతో 153 మంది రైతులకు రూ.243.32 ఎకరాల్లో భూసమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా రూ.4.50 లక్షలు బాధితులకు సహాయం చేశామన్నారు. 62 మంది విద్యార్థులకు రూ.13.63 లక్షలు విలువ చేసే ట్యాబ్‌లను అందజేశామన్నారు. సచివాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సమస్య నమోదు పుస్తకం ద్వారా అందిన 659 సమస్యల్లో అత్యధికం పరిష్కరించామన్నారు. అనంతరం మాముడూరులో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, మిల్క్ చిల్లింగ్ సెంటర్లను లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వ శాశ్వత భవనాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూమాటి విజయభాస్కరరెడ్డి, జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు పి.చంద్రశేఖరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పి.బాలగంగాధర్‌రెడ్డి, సర్పంచ్ చిన్నయ్య, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు ఎ. శ్రీనివాసులనాయుడు, రమాదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు బి.సుధాకర్‌రెడ్డి, మేకల వెంకటేశ్వర్లు, కార్తీక్, శేఖరరెడ్డి, రవీంద్రనాయుడు, మురళీకృష్ణ, పి.రామమనోహర్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీ, శీనయ్య, జయంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డికి ఘన స్వాగతం పలుకుదాం

- మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న మేకపాటి రాజారెడ్డి

దుత్తలూరు: నెల్లూరు పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి బుధవారం ఒంగోలు నుంచి నెల్లూరు రానున్నారని, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉండాలని ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం దుత్తలూరులోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని ప్రకటించగానే జిల్లాలోని వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం వచ్చిందన్నారు. విజయసాయిరెడ్డి పార్లమెంట్‌లో ఏపీ గౌరవం పెంచారన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో భారీ మెజార్టీతో గెలవడమే కాక విజయసాయిరెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారన్నారు. వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుడిగా ఉంటూ ట్రబుల్ షూటర్‌గా ఉన్నారన్నారు. ఉదయగిరి పార్టీ శ్రేణులు కావలి దగ్గర ఘన స్వాగతం పలికేందుకు వందలాది కార్లతో ర్యాలీగా నెల్లూరు చేరాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కలిసినప్పుడు పులివెందుల తర్వాత ఉదయగిరి నియోజకవర్గం మెజారిటీ ఉండాలన్నారు. విజయసాయిరెడ్డి రాకతో ఉదయగిరి భారీ మెజార్టీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విజయసాయిరెడ్డి జిల్లా వాసి అని, జిల్లాపై పూర్తి అవగాహనతో పాటు అందరి పరిచయాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వింజమూరు, కలిగిరి జెడ్పీటీసీలు గణపం బాలకృష్ణారెడ్డి, పాలూరు మాల్యాద్రిరెడ్డి, దుత్తలూరు, ఉదయగిరి, వింజమూరు, వరికుంటపాడు మండలాల కన్వీనర్లు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, జి.ఓబుల్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, తిరుపతయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ అలీ అహ్మద్, పలు మండలాల నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి పొగాకు వేలం ప్రారంభం

- గిట్టుబాటు ధర కోసం ఆశగా రైతులు



సాగులో ఉన్న పొగాకు

మర్రిపాడు: డీసీపల్లి పొగాకు బోర్డు వేలం కేంద్రంలో బుధవారం నుంచి పొగాకు వేలం ప్రారంభం కానుంది. కేంద్ర ప్రభుత్వం పొగాకు ఉత్పత్తి రేట్లను అధికంగా పెంచుతున్నప్పటికి వాటి డిమాండ్లు మాత్రం తగ్గడం లేదు. లాభ నష్టాలను పక్కన పెట్టి రైతులు మాత్రం పొగాకు పంటను సాగు చేస్తూనే వస్తున్నారు. అయితే గత రెండేళ్ల నుంచి పొగాకు రైతులు లాభాలను అందుకుంటున్నారు. దీంతో పూర్వం పొగాకు సాగు చేసి వదిలేసిన రైతులు తిరిగి పొగాకు పంట వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ ఏడాది ఖర్చులు, కూలీల ధరలు రెట్టింపు కావడమే కాక పొగాకు నాటేందుకు పెరిగిన కూలిలు, ఎరువులు, ముఠా కూలీలు, క్యూరింగ్ చేసేందుకు కర్ర కొనుగోలు, గ్రేడింగ్ చేసేందుకు గతేడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది పెట్టుబడులు కూడా విపరీతంగా పెరిగాయి. బోర్డు పరిధిలోని 10 మండలాల్లో 1,721 పొగాకు బ్యారెన్లలో 2,129 మంది రైతులకు బోర్డు గత ఏడాది 6.28 మిలియన్ కేజీలను అనుమతినివ్వగా గతేడాది 8.3 మిలియన్ కిలోలు రైతులు అధికంగా పండించడంతో అదనపు పొగాకును కోనేందుకు బోర్డు నుంచి ప్రత్యేక అనుమతులు తీసుకుని వేలం నిర్వహించారు. ఈ ఏడాది రూ.180.38 కోట్ల వ్యాపారం జరిగింది. ఈ ఏడాది 10 మండలాల్లో 2,150 మంది రైతులు 1,785 పొగాకు బ్యారెన్లకు బోర్డులో రిజిస్టర్ చేసుకున్నారు.

ధరలు ఆశాజనకంగా ఉంటాయని ఆశిస్తున్నాం



ఈ ఏడాది ధరలు రైతులకు ఆశాజనకంగా ఉంటాయని అనుకుంటున్నాం. మార్కెట్ ధరలు రోజు రోజుకు మారుతుండడంతో రైతులు బేళ్లను తెచ్చేటప్పుడు ముందురోజు మార్కెట్‌ను బట్టి ఆ గ్రేడ్ బేళ్లు తెచ్చి విక్రయించుకోవాలి.

– జీ రాజశేఖర్, వేలం నిర్వహణాధికారి, డీసీపల్లి పొగాకు బోర్డు

పాస్టర్ల నూతన కమిటీ ఎంపిక

ఉదయగిరి: నియోజకవర్గ స్థాయి పాస్టర్ల నూతన అసోసియేషన్‌ను మంగళవారం ఉదయగిరిలోని ఏబీఎం చర్చిలో పలువురు పాస్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా బి.అహరోన్, ఉపాధ్యక్షుడిగా థామస్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.జాషువా, జాయింట్ సెక్రటరీగా ప్రేమానందం, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జోసఫ్, ట్రెజరర్‌గా డేవిడ్, గౌరవధ్యక్షుడిగా రమేష్, గౌరవ ఉపాధ్యక్షుడిగా ముత్తయితో పాటు మరో ఎనిమిది మంది సభ్యులను ఎన్నుకున్నారు.



ప్రమాణం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు